PRGI NO: TGTEL/25/A2356


# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 07-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 127 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## సర్వే అవసరమైతే సుప్రీంకు

- ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మమతా బెనర్జీ మండిపాటు - సర్ ప్రక్రియను అమానవీయ ప్రవర్తన అని ఆగ్రహం - గంగసాగర్, దాని పరిసర ప్రాంతాల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం హర్షణీయం



బంగాల్లో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై) మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. సర్ ప్రక్రియను అమానవీయ ప్రవర్తనగా అభివర్ణించిన ఆమె, దీనిపై కోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. అధికారుల వేధింపులు,భయంతో అనేక మంది మరణించడంతో పాటు ఆస్పత్రి పాలవుతున్నట్లు చెప్పారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మురిగంగాలో వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

## అసెంబ్లీలో మేడారం సందడి

- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం మల్లుతోపాటు పలువురు మంత్రులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన మంత్రులు సీతక్క, కొండా సరేఖ



తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ ఎస్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్కఉసారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పలువురు పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి మేడారం జాతరకు ఆహ్వానించారు. ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేసి మహా జాతరకు రావాలని మంత్రులు కోరారు.

## పోలవరం -నల్లమలను వ్యతిరేకిస్తున్నాం



పోలవరం-నల్లమల సాగర్ను తాము అన్ని ఫోరమ్లలో వ్యతిరేకిస్తున్నామని, బీఆర్ఎస్ నేత హరీశ్రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదని మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి అన్నారు. పోలవరం-నల్లమల.. ఇంటర్ స్టేట్ రూల్స్కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ రాసినట్లు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "మా అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించింది. పోలవరం-నల్లమల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తోంది. సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సూచించాం.

## ట్రంప్-మోడీ ఆలింగనం దేశానికి ఏం లాభం?

బలవంతపు కౌగిలింతలు, ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం

## వికసిత్ భారత్లో రేప్ కేసు నిందితులకు బెయిల్



## విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు

- అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ - పీఎం కుసుమ్కు రైతులు ఆసక్తి చూపించడం లేదు - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



రాష్ట్రంలో సోలార్ పవర్ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

మిగతాది 2లో

## కేరళతో పోటీ పడేలా తెలంగాణను తీర్చిదిద్దుతాం



2 లో

- రానున్న రోజుల్లో పర్యాటకంలో కొత్తపుంతలు - శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

పర్యాటకంలో కేరళ రాష్ట్రంతో పోటీ పడే విధంగా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతున్నామని, రానున్న రోజుల్లో పర్యాటకం కొత్త పుంతలు తొక్కనుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మకాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు.

## ఇందిరా మహిళా శక్తి - సంక్షమ పథకమే కాదు సామాజిక విప్లవం

- దీని వల్ల 20కిపైగా వ్యాపార రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నాం మహిళలు ఆర్థికంగా బలపడాలన్నదే సర్కార్ లక్ష్యం - శాసన సభలో మంత్రి సీతక్క



మిగతాది 2లో

తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు మహిళా సాధికారతకు, ప్రజా సంక్షమానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నాయని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంచి సీతక్క సమాధానం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవం, సమానత్వం లక్ష్యంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఈ రోజు ఒక సంక్షమ పథకం కాదు ఒక సామాజిక విప్లవంగా ముందుకు సాగుతోంది.

## నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం

2 లో

- రోడ్లు, మౌలిక సదుపాయాల పనులను మంత్రి కోమటిరెడ్డి పర్యవేక్షణ - భూసేకరణ, నాలా పనులు, రోడ్డు అనుసంధానంపై ఉన్నత స్థాయి సమీక్ష - వేగవంతం చేయాలంటూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్కు ఆదేశాలు



గోషామహల్లో నిర్మిస్తున్న నూతన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల పురోగతి, రోడ్డు మౌలిక సదుపాయాల పరిస్థితిని క్షత్రస్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్కు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, సంబంధిత అన్ని శాఖల అధికారులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు.

## సంక్షమానికి పెద్ద పీఠ వేస్తున్నాం



2 లో

- గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సంక్షభం వల్లే ఇబ్బందులు - బీసీల అభివృద్ధికి రూ.11 వేల కోట్లు కేటాయించగా..రూ.2,400 కోట్లు ఖర్చు గతంలో 300 మందికి ఇచ్చే విదేశీ విద్య స్కాలర్షిప్లు ఇప్పుడు 700 మందికి ఇస్తున్నాం - శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని రవాణా, బీసీ సంక్షమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పారు.

# ఇందిరా మహిళా శక్తి

తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు మహిళా సాధికారతకు, ప్రజా సంక్షమానికి గొప్ప ఉదాహరణ గా నిలుస్తున్నాయని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంచి సీతక్క సమాధానం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవం, సమానత్వం లక్ష్యంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఈ రోజు ఒక సంక్షమ పథకం కాదు ఒక సామాజిక విప్లవంగా ముందుకు సాగుతోంది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా 20కి పైగా వ్యాపార రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తూ, మా ప్రభుత్వం పెద్దన్న పాత్రను పోషిస్తోంది. మహిళలు కేవలం సహాయకులుగా కాదు నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలన్నదే మా ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు తక్కువ ధరల్లో రుచికరమైన ఆహారం అందించే కేంద్రాలుగానే కాకుండా, మహిళల జీవితాల్లో వెలుగులు నింపే సాధనాలుగా మారాయి. ఎన్ని ఫైవ్ స్టార్ హెరీటళ్ళు ఉన్నా అమ్మ చేతి రుచి ఎక్కడా దొరకదు. అదే రుచి, అదే మమకారంతో వంటకాలు అందించేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వేదికలుగా నిలుస్తున్నాయి. శుచి మాత్రమే కాద మహిళల ఆత్మవిశ్వాసానికి, ఆత్మగౌరవానికి ఇవి ప్రతీకలుగా మారాయి. పాలనకు గుండెకాయ లాంటి డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదలైన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ప్రస్థానరౌ ఈ రోజు ఒక ఉద్యమంలా మారుమూల ప్రాంతాల వరకూ విస్తరిస్తోంది. కలెక్టరేట్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, పర్యాటక కేంద్రాలు, రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లు ప్రజలకు సేవలందిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 250 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మహిళలు నాణ్యమైన సేవలు అందించాలంటే శిక్షణ అవసరం. అందుకే క్యాంటీన్ల కోసం అవసరమైన షెఫ్ శిక్షణ, క్యాంటీన్ నిర్వహణపై ఒక్కొక్కరికి 22 వేల 300 రూపాయల (రూ.22,300 వ్యయంతో, మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు 10 రోజుల పాటు హైదరాబాద్ లోని జాతీయ పర్యాటక, ఆతిథ్య నిర్వహణ సంస్థ (నిథం) ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు కోసం అవసరమైన పెట్టుబడిని రుణాల రూపంలో అందిస్తున్నాం. అత్యవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు, ప్రభుత్వ సంస్థల్లో ఉచితంగా స్థలాన్ని కేటాయిస్తున్నాం. దీంతో అద్దెలు, అప్పుల భారం లేకుండా అక్కచెల్లెమ్మలు ధైర్యంగా తమ వ్యాపారాలను నిర్వహించగలుగుతున్నారు. ఈ క్యాంటీన్ల నిర్వహణను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించడం ద్వారా, వేలాది మహిళలకు ఉపాధి లభిస్తోంది. వంటగదిలో వారి నైపుణ్యాలకు గుర్తింపు లభించడంతో పాటు, స్థిరమైన ఆదాయం కూడా అందుతోంది. అనేక మంది అమహిళలు తొలిసారి స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతూ, కుటుంబ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో శుభ్రత, నాణ్యత, పోషక విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. తక్కువ ధరలో రుచికరమైన, పోషకాహార భోజనం లభించడం వల్ల సామాన్యులు, విద్యార్థులు, పర్యాటకులు ఈ క్యాంటీన్లపై పూర్తి విశ్వాసం పెంచుకున్నారు. రోజూ వేల మందికి అందుబాటు ధరల్లో ఆకలి తీర్చే కేంద్రాలుగా ఇవి మారాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో జీవన వ్యయం పెరుగుతున్న ఈ సమయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు పేదల జీవితాల్లో పెద్ద ఊరటగా నిలుస్తున్నాయి. మహిళా సాధికారత, ప్రజా సంక్షమం అనే రెండు లక్ష్యాలను ఒకేసారి సాధిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు తెలంగాణ ప్రభుత్వ సంక్షమ పాలనకు స్పష్టమైన ప్రతీక గా నిలుస్తున్నాయి. అందుకే రాబోయే రోజుల్లో ఇవి మరిన్ని ప్రాంతాలకు విస్తరించి, మరింత మంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ, పేద ప్రజల ఆకలి తీరుస్తాయని మేము బలంగా నమ్ముతున్నాం. మహిళల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్న భారత రాజ్యంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ మహిళల ఆర్థిక బలోపేతం కోసం మా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది. మహిళ శక్తి ముందుకు సాగితే.. తెలంగాణ మరింత బలంగా నిలుస్తుంది. అదే మా ప్రభుత్వ సంకల్పం. అవసరం ఉన్న ప్రతిచోట ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తాం. నిన్ననే మేడారంలో వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మేడారంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# సంక్షమానికి పెద్ద పీఠ వేస్తున్నాం

బీసీల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం శాసన మండలిలో లిఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పారు. బలహీన వర్గాలకు సంబంధించి రూ.11 వేల కోట్లు కేటాయించినప్పటికీ రూ.2400 కోట్లు ఖర్చు అయింది.. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సంక్షభం వల్లే ఇప్పుడు ఇబ్బందులు ఉన్నాయి. దానిని అధిగమిస్తూ మిగిలిన పథకాలు కార్యక్రమాలు అమలు జరుగుతుంది. విదేశీ విద్య స్కాలర్షిప్ లు గతంలో 300 మందికి ఇచ్చేది ఇప్పుడు 700 మందికి ఇస్తున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే వారికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది. 100 నియోజకవర్గాల్లో ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు ఖర్చు చేస్తూ నిర్మాణం జరుగుతుంది. ఇందులో బలహీన వర్గాలకు సంబంధించి దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చాం.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఇంకా అమలు చేయలేదు. గత 10 సంవత్సరాల్లో కనీసం 2400 కోట్లు ఖర్చు కూడా చేయలేదు. బలహీన వర్గాల సంబంధించిన కార్యాచరణ కార్యక్రమాల అమలు సంబంధించి బలహీన వర్గాల ప్రజా ప్రతినిధుల తో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. ఇంక్లూజీవ్ గ్రోత్ లో బలహీన వర్గాలది కీలక పాత్ర ఉంది. కళ్యాణ లక్ష్మ లబ్ధిదారులకు చెక్కులు అందించడం లో ఆలస్యం కావడం లేదు. జిల్లాల్లో కొంత వెరిఫికేషన్ ఆలస్యం అవుతుంది.. గ్రీన్ ఛానెల్ ద్వారా చెక్కులు అందిస్తున్నాం. గీతా వృత్తిదారులకు కాటమయ్య 10 వేల చొప్పున మూడు దశల్లో కిట్స్ అందించాం. బలహీన వర్గాల విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగుపర్చడానికి కుల సర్వే చేశాం.. అందులో నివేదిక ద్వారా అభివృద్ధి చేసుకుంటాం. విద్య పటిష్టంగా ఉంటేనే ఆ కుటుంబం సమాజం అభివృద్ధి జరుగుతుంది. గతంలో మెస్ చార్జీలు, అద్దె భవనాల పేమెంట్ ఆలస్యమైయ్యేది. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడానికి ఇప్పుడు మేము మెస్ చార్జీలు పెంచాం.. గురుకులాల హాస్టల్ అద్దెలు కూడా గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లిస్తున్నాం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించి ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బిల్లుల చెల్లింపు ఎక్కడ ఆలస్యం లేదని మంత్రి పొన్నం వివరణ ఇచ్చారు..అలాగే ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, బండా ప్రకాష్, అంజిరెడ్డి లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం ఇచ్చారు. బలహీన వర్గాల అభివృద్ధికి న్యాయం చేయాలనే సంకల్పంతో పోతున్నాం. విదేశీ విద్య స్కాలర్షిప్ లు పెంచాం.. గత ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేసినప్పటికీ భవనాలు నిర్మించలేదు. వాటికి కిరాయి కట్టలేక ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడింది.. ఎప్పటికప్పుడు అద్దె చెల్లిస్తున్నాం.. విద్యార్థులకు 40 మెస్ చార్జీలు పెంచి అమలు చేస్తున్నాం వారికి నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. కాస్మోటిక్ చార్జీలను పెంచాం.బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తాం.. వాటికి కేటాయించిన నిధులు ఖర్చు చేస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో బీసీ మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి కుట్టు మిషన్ లు అందిస్తాం.. ఇటీవల మధిర లో పైలెట్ ప్రాజెక్ట్ గా బీసీ మహిళలకు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పన జరిగింది.. త్వరలోనే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లను అహ్వానించి బీసీ ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తాం. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి బీజేపీ సభ్యులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి.. బలహీన వర్గాలకు విద్యా, ఉపాధి రాజకీయాల్లో న్యాయం జరుగుతుంది. కేంద్రంలో బలహీన వర్గాల మంత్రిత్వ శాఖ లేదు.. అక్కడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న. ఒక ఎంజేపి లోనే లక్ష 50 వేల మంది చదువుతున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు లలో 10 లక్షల మంది విద్యార్థుల వరకు చదువుతున్నారు. బలహీన వర్గాలకు సంబంధించి ఏ కార్యక్రమం తీసుకోవాలన్న ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా కార్యాచరణ తీసుకుంటుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.

# విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు




రాష్ట్రంలో సోలార్ పవర్ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు.పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు.స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు ఃట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 ఎస్పీ డిసిఎల్ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు... మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదుః అని డిప్యూటీ సీఎం చెప్పారు.

# కేరళతో పోటీ పడేలా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతాం

పర్యాటకంలో కేరళ రాష్ట్రంతో పోటీ పడే విధంగా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతున్నామని, రానున్న రోజుల్లో పర్యాటకం కొత్త పుంతలు తొక్కనుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మకాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, పాయల శంకర్, మీర్ జుల్ఫికర్ అలీ అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం అనుకున్న రీతిలో పర్యాటకం అభివృద్ధి చెందలేకపోయిందని, రాష్ట్రంలో గతంలో పర్యాటక విధానం అంటూ లేకపోడవంతో ఈ రంగం తీవ్ర నిర్లక్ష్యనికి గురైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు నూతన పర్యాటక విధానాన్ని 2025-2030 తీసుకువచ్చామని వెల్లడించారు. పర్యాటక రంగాన్ని పీపీపీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్శించేందుకు రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదంలు భాగంగానే టూరిజం కానక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని, అనూహ్య స్పందన వచ్చిందని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రంగం వాటాను పెంచడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం నిబద్ధతో పని చేస్తుందని స్పష్టం చేశారు.కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయం కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. కౌలస్ కోట, నాగన్న మెట్ల బావి అభివద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయం, డిచ్ పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి పర్యాటక పరంగా ఉన్న అవకాశాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి అమలు చేస్తాం. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియా టూరిజం స్పాట్ తీర్చిదిద్దడంతో పాటు ఎస్సాఆర్ఎస్పీ రిజర్వాయర్ లో బోటింగ్ సదుపాయం, హరిత హెూటల్ పునరుద్ధరణ, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామనిగా వివరించారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలోని దేశంలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ లక్ష్మనరసింహ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు.ద

గోషామహల్లో నిర్మిస్తున్న నూతన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల పురోగతి, రోడ్డు మౌలిక సదుపాయాల పరిస్థితిని శత్రస్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ కు ఆదేశాలు రోడ్లు, మౌలిక సదుపాయాల పనులను మంత్రి కోమటిరెడ్డి పర్యవేక్షణ భూసేకరణ, నాలా పనులు, రోడ్డు అనుసంధానంపై ఉన్నత స్థాయి సమీక్ష వేగవంతం చేయాలంటూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస రాజ్కు ఆదేశాలు

జారీ చేశారు. ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, సంబంధిత అన్ని శాఖల అధికారులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో గుర్తించిన 56 నిర్మాణాలను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిగా తొలగించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. దీనివల్ల ఆసుపత్రి నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతాయని వెల్లడించారు. ఇంతకు ముందు పోలీస్ శాఖ పరిధిలో ఉండి, అనంతరం వైద్య విద్యా సంచాలకత్వ శాఖ (డీఎంఈ)కి బదిలీ అయిన భూమికి సంబంధించి భూఉపయోగ మార్పు అంశంలో, ఎంఏ అండ్ యూడీ శాఖ నుంచి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) జారీ పెండింగ్లో ఉందని అధికారులు వివరించారు. ప్రాజెక్టు కన్సల్టెంట్లు, 2026 జనవరి 10 నాటికి పూర్తి డ్రాయింగుల షెడ్యూల్ను సమర్పిస్తామని, ఆమోదించిన కాలపరిమితి ప్రకారం పనులు కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ కాడ్ శాఖ సమర్పించిన ప్రస్తుత నాలా డిజైన్ ను సమీక్షంచిన అనంతరం, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్)కు వెంటనే పనులు ప్రారంభించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రోడ్డు మౌలిక సదుపాయాల విషయంలో ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్డీఓబీ)కు తక్షణమే డిజైన్ సిద్ధం చేయాలని, ఆసుపత్రి ప్రవేశ రోడ్డులో ట్రాఫిక్కు ఆటంకంగా మారిన మ్యాన్హౌ హెరీల్ను సరిచేయాలని, పరిసర రోడ్ల అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ వేగంగా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి అయ్యేలా పెండింగ్లో ఉన్న అన్ని

# నూతన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పనులను వేగవంతం



ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల పురోగతి, రోడ్డు మౌలిక సదుపాయాల పరిస్థితిని శత్రస్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ కు ఆదేశాలు రోడ్లు, మౌలిక సదుపాయాల పనులను మంత్రి కోమటిరెడ్డి పర్యవేక్షణ భూసేకరణ, నాలా పనులు, రోడ్డు అనుసంధానంపై ఉన్నత స్థాయి సమీక్ష వేగవంతం చేయాలంటూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస రాజ్కు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, సంబంధిత అన్ని శాఖల అధికారులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో గుర్తించిన 56 నిర్మాణాలను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిగా తొలగించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. దీనివల్ల ఆసుపత్రి నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతాయని వెల్లడించారు. ఇంతకు ముందు పోలీస్ శాఖ పరిధిలో ఉండి, అనంతరం వైద్య విద్యా సంచాలకత్వ శాఖ (డీఎంఈ)కి బదిలీ అయిన భూమికి సంబంధించి భూఉపయోగ మార్పు అంశంలో, ఎంఏ అండ్ యూడీ శాఖ నుంచి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) జారీ పెండింగ్లో ఉందని అధికారులు వివరించారు. ప్రాజెక్టు కన్సల్టెంట్లు, 2026 జనవరి 10 నాటికి పూర్తి డ్రాయింగుల షెడ్యూల్ను సమర్పిస్తామని, ఆమోదించిన కాలపరిమితి ప్రకారం పనులు కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ కాడ్ శాఖ సమర్పించిన ప్రస్తుత నాలా డిజైన్ ను సమీక్షంచిన అనంతరం, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్)కు వెంటనే పనులు ప్రారంభించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రోడ్డు మౌలిక సదుపాయాల విషయంలో ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్డీఓబీ)కు తక్షణమే డిజైన్ సిద్ధం చేయాలని, ఆసుపత్రి ప్రవేశ రోడ్డులో ట్రాఫిక్కు ఆటంకంగా మారిన మ్యాన్హౌ హెరీల్ను సరిచేయాలని, పరిసర రోడ్ల అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ వేగంగా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి అయ్యేలా పెండింగ్లో ఉన్న అన్ని పనులను సమాంతరంగా చేపట్టాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

# ప్రేమించి మోసం చేసి, ఆమె ఆత్మహత్యకు కారణమైన డాక్టర్ అరెస్ట్

మేకార్తి దినపత్రిక జనవరి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో హౌస్ సర్జన్‌గా పనిచేస్తున్న పేద దళిత కుటుంబానికి ఎంబీబీఎస్ విద్యార్థిని బి. లావణ్య (23) జోగులాంబ గద్వాల జిల్లా మానోపాడు మండలం జల్లాపురం గ్రామం. మృతురాలు గవర్నమెంట్ సాంఘిక సంక్షమ పాఠశాలలో చదివి తదుపరి హైదరాబాద్ గచ్చిబౌలి లో గల గౌలిదొడ్డి క్యాంపస్ నందు ఇంటర్ పూర్తి చేసి మొదట ప్రయత్నంలోనే 2020లో సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్‌లో చేరినది. ఆమె ట్రాక్ రికార్డ్ ప్రకారంగా చదువులో, ఆటలలో చురుకుగా ఉన్నట్టుగా తెలుస్తుంది. ఆమె తల్లిదండ్రులు కూలిపనిచేస్తూ జీవిస్తున్నారు. అక్క శిరీష హైదరాబాద్ సాఫ్ట్ వేర్ గా జాబ్ చేస్తుండగా లావణ్య సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇంటర్న్‌షిప్ చేస్తోంది. అదే సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీనియర్ రెసిడెంట్‌గా డాక్టర్ జనరల్ మెడిసిన్ చదువుచున్న సికింద్రాబాద్ ఆల్వాలకు చెందిన ప్రణయ్ తేజ్‌తో గత సంవత్సరం జూలై నెలలో పరిచయం ఏర్పడి ప్రేమ సంబంధంగా మారింది, వివాహం చేసుకుంటానని నమ్మించి సన్నిహితంగా మెలిగిన ప్రణయ్ తేజ్, అనంతరం కుల భేదం కారణంగా వివాహానికి నిరాకరించడంతో లావణ్య తీవ్ర మనస్తాపానికి గురై జనవరి 3న లావణ్య తీవ్ర మనోవేదనతో మెడికల్ కాలేజీ హాస్టల్ రూమ్ నందు గడ్డి నివారణకు వాడే పారాక్విట్ మందును సెలైన్ ఎక్కించే సూది ద్వారా ఇంజక్షన్ చేసుకోవడంతో అపస్మారక స్థితిలో ఉండగా తన రూం మేట్స్ గుర్తించి చికిత్స గురించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా, చికిత్స పొందుతూ జనవరి 4 నాడు తెల్లవారుజామున 01.00 గంటలకు నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందిననది. అట్టి విషయమై మృతురాలు అక్క శిరీష ఫిర్యాదు సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కేసు నమోదు చేయగా అట్టి కేసును దర్యాప్తు ను ప్రారంభించి నిందితుని ఆచూకీ గురించి సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్, ఎస్.ఐ వెంకటేశ్వర్లు టీంగా ఏర్పాటు చేసి పంపించగా నిందితుడైన ప్రణయ్ తేజ్ పట్టుకోని రాగ విచారణ ముద్దాయి బి.సి కంసాలి కులానికి చెందిన వ్యక్తి కాగా మృతురాలు దళిత సామాజిక వర్గానికి చెందినందున సెక్షన్ 108, 69 బి.ఎన్.ఎస్ మరియు ఎస్సీ/ఎస్టీ చట్టం ప్రకారంగా అరెస్ట్ చేసి రిమాండ్ గురించి కోర్టుకు పంపించడం జరిగింది

# తెలుగు మహాసభలో సాహిత్య ప్రతిభ పురస్కారం అందుకున్న పద్య కవి వెంకట్

మేకార్తి దినపత్రిక జనవరి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పద్యకవి వ్యాఖ్యాత, సంస్కృతభాషా ప్రచార సమితి ఉమ్మడి మెదక్ ,వరంగల్,కరీంనగర్,మరియు సిద్దిపేట జిల్లాల అధ్యక్షులుఅబ్రశ్రీ, మల్లినాథసూరి కళాపీఠం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు డా, వెంకట్ ప్రపంచ తెలుగు మహాసభల-2026 సాహిత్య, సాంస్కృతిక, పద్య,ప్రతిభ పురస్కారములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు డా, గజల్ శ్రీనివాస్ కన్వీనర్ కొల్లి రమావతి,కొల్లూరి రాజేష్, చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పద్య కవి వెంకట్ మాట్లాడుతూ గుంటూరు,అమరావతి శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో మూడురోజులపాటు జరిగిన 3 వ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్నానని డా.దాశరథి,డా. సి.నారాయణరెడ్డి,జాషువా,కరుణశ్రీ,నన్నయ్య,తిక్కన,ఎర్రన,పోతన ,కాళోజీ,సభా వేదికలపై కవిసమ్మేళనాలల్లో పద్యాలను రాగయుక్తంగా ఆలపించి కవితలను వినిపించి శ్రీనాథ సాహితీ సదస్సుల్లో ,సాంస్కృతిక కార్యక్రమాల్లో తనదైనా బాణీలో తెలుగుభాష గొప్పతనమునుగూర్చి సందేశమిచ్చానని తెలుపుతూ దివంగత నందమూరి తారక రామారావు ప్రధాన వేదికలో జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్యమునకు




సేవలు అందించే ప్రతినిధుల సదస్సులో పాల్గొని తెలుగుసాహిత్య వైభవమును చాటిచెప్పానని తెలుగువెలుగు,తెలుగుసాహితి,జానపద సవ్వడి,సంగీత సాంస్కృతిక సభావేదికల్లో ప్రతినిధిగా పాల్గొన్నానని చెప్పారు,52 దేశాల నుండి 5 లక్షలమంది సకల కళా రంగాల ప్రముఖులు,కవులు, కళాకారులు పండితులు, సాహితీవేత్తలు,తదితరులు సభల్లో పాల్గొన్నట్లు వెంకట్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రపంచ తెలుగు మహాసభల్లో అవకాశం రావడం పట్ల గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ,ఉపసర్పంచ్ మల్లం శ్రీనివాస్, తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం,మాజీ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మేరుగు శ్రీనివాస్,పబ్బోజు విజేందర్,చెరుకు రమణారెడ్డి,మాజీ ఎంపీటీసీ మేరుగు కృష్ణ మరియు సిద్దిపేట జిల్లా కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.

# బిజెపి నాయకులను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి





మేకార్తి దినపత్రిక జనవరి 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ లో గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు శ్రీ దత్తాద్రి గౌడ్ గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు తదనంతరం హాస్పిటల్లో చేరారు వారిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు తదనంతరం జగదాంబ తండాలోని పుల్యా నాయక్ గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు నేడు వారి స్వగృహానికి వెళ్లి వారిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి గారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట్ మండల అధ్యక్షులు కోడె రమేశ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి ముస్తఫా నగర్ గ్రామ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య మండల ప్రధాన కార్యదర్శి లు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ గంభీరావుపేట మండల నాయకులు డాక్టర్ సత్యనారాయణ రవీందర్ సత్యనారాయణ మురళి గౌడ్ దేవేందర్ యాదవ్ భాస్కర్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

# సీపీఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి.

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్.**

మేకార్తి దినపత్రిక జనవరి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




భారత గడ్డపై సీపీఐ పందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగనుందని ఈ సభలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎన్నో పోరాటాలు త్యాగాలు నిర్వహించి కార్మిక, కర్షక పేద ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన సీపీఐ దేశ స్వతంత్ర్యం ఉద్యమం, తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం, నిజాం రజాకార్ల వ్యతిరేక ఉద్యమం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించి నిర్బంధాలను సైతం ఎదిరించి ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే ఉందన్నారు. బహిరంగ సభ ఈనెల 18న ఖమ్మం పట్టణంలో జరగనుందని ఈ సభలకు 40 దేశాల ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. చేర్యాల ప్రాంతం నుండి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, నంగి కనకయ్య, వలబోజు నరసింహాచారి, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, పొన్నబోయిన శ్రీనివాస్, బండారి సిద్దయ్య, ఎగుర్ల ఎల్లన్న, నంగి సత్తయ్య, పోచబోయిన పరమ శేఖర్, కర్రె ఆంజనేయులు, కేఆర్ రోహిత్ రెడ్డి, విజేష్ లు ఉన్నారు.

# రైతులకు యూరియా కార్డు ల పంపిణీ.దుబ్బాక మున్సిపాలిటీ. ధర్మాజీ పెట్ వార్డు.

మేకర్తి దినపత్రిక జనవరి 06 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.

రోజు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ధర్మాజీపేట వార్డ్ ఆఫీస్ లోవ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొని.రైతులకు యూరియా కార్డులు అందించిన.కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.ఆత్మ కమిటీ డైరెక్టర్.దుబ్బాక నియోజకవర్గం కర్ణంపల్లి రమేష్ గౌడ్.మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలుస్తామని.తెలిపారు వ్యవసాయదారుల. బతుకు కులాసా. పెట్టుబడి సాయంగా రైతు భరోసా.



# రోడ్ సురక్ష అభియాన్/ రహదారి భద్రత అభియాన్ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక జనవరి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం రోడ్ సురక్ష అభియాన్ / రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ప్రధాన కూడలి అయిన విక్టరీ చౌరస్తా ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ నందు ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ , తన సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది తో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగిన వాహన చోదకులకి ప్ల కార్డులు ప్రదర్శిస్తూ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలను మద్యం తాగి వాహనాలు నడపకూడదు, డ్రైవింగ్ చేయాలంటే కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, అతివేగం ప్రమాదాలు కు కారణం కావున అతివేగంగా వాహనాలు నడపకూడదు, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకూడదు అని వాహనదారులకు సూచించడం జరిగింది ఇట్టి ప్రోగ్రాంలో ఎస్సై విజయ భాస్కర్,గోపాల్ రెడ్డి, ఉమేష్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి, కానిస్టేబుల్స్ అఖిల్, ప్రవీణ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం.

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్.**
**- 1,50,000 ఎల్ఓసీ (లక్ష యాభై వేల రూపాయల)అందజేత.**

మేకార్తి దినపత్రిక జనవరి 6. సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన పాతూరి గాలమ్మ ఔ/రా గాల్ రెడ్డి కి మోకాలి చికిత్స సర్జరీకి పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా, ఇట్టి విషయాన్ని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుక రాగా, వెంటనే స్పందించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి తెలియజేయగా వారు స్పందించి ఎల్ఓసీ(జవీ=ఖీ) ద్వారా 1,50,000 రూ (లక్ష యాభై వేల రూపాయలు) మంజూరు చేయించారు. ఇట్టి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ ఎల్ఓసీ మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..


# బెల్ట్ షాప్ వేలం

మేకార్తి దినపత్రిక జనవరి 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

ఇటీవలే పలు గ్రామాల్లో నూతన సర్పంచ్లు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. రిజిస్టర్?లో తొలి సంతకం చేసిన కొందరు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సాధిస్తూ ముందుకు వెళ్తున్నారు. కొంతమంది సర్పంచ్లు గ్రామాల్లో మద్యపానానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తూ మద్యపాన రహిత తీర్చిదిద్దడానికి ముందడుగు వేస్తున్నారు. అందుకు భిన్నంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో బెల్ట్ షాపు ను బహిరంగ వేలం నిర్వహించడం చర్చనీయంగా మారింది.మద్యం విక్రయాలు ఇప్పుడు.. ఏకంగా బాహాటంగా విక్రయించుకోవడానికి అవకాశం కల్పించే తాజా చర్యలు ఉన్నట్లుగా విమర్శలొస్తున్నాయి. గ్రామంలో బెల్ట్ షాపు ఓపెన్ చేసేందుకు బహిరంగ వేలం నిర్వహించినట్లుగా తెలుస్తోంది. ఆ మేరకు గ్రామంలోని నడిబొడ్డున ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద వేలంపాడగా , వేలం పాటలో చివరకు ఓ వ్యక్తి రూ.3 లక్షల 57 వేలకు చేజిక్కించుకున్నట్లుగా అత్యంత విశ్వసనీయ సమాచారం. దీనిపై గ్రామస్తుల నుంచి ఆందోళన వ్యక్తం అవుతున్నా, వారు బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఎవరైనా ముందుకొస్తే ఇబ్బందులకు గురవుతామన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. మద్యనిషేధాన్ని ప్రోత్సహించి.. అందుకు అనువైన చర్యలు తీసుకొని గ్రామాన్ని ఆదర్శంగా నిలుపాల్సింది పోయి.. బెల్ట్ షాపులకు వేలం పాడడం ఏమిటంటూ.. సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# రీజినల్ మేనేజర్ గారిని కలిసిన బిసి ఉద్యోగులు.

మేకార్తి దినపత్రిక నిజామాబాద్ ఇంచార్జ్ నాగేష్.



ఈరోజు నిజామాబాద్ జిల్లా ఆర్టిసి ఉద్యోగుల సంఘం సభ్యులందరూ రీజినల్ మేనేజర్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయం సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రీజనల్ అధ్యక్షులు లక్ష్మణ్ రీజినల్ సెక్రటరీ ఎస్ శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు చీఫ్ అడ్వైజర్ పి సాయిలు లీగల్ అడ్వైజర్ ఆకుల మహేందర్ మరియు మహిళా రీజినల్ జాయింట్ సెక్రటరీలు మంజుల ధనలక్ష్మి వాణి భాగ్య మరియు ఆర్మూర్ డిపో ప్రెసిడెంట్ బిఎస్ నారాయణ ఆర్మూర్ డిపో చైర్మన్ కే నాగేష్ వి ప్రసాద్ మెకానిక్ ఆర్ ఎం మేడం గారిని మరియు పిఓ మేడం గారిని శాలువాలతో సన్మానించడం జరిగింది

# మెదక్ అభివృద్ధియే ఎమ్మెల్యే విజన్

- ఎమ్మెల్యే విజ్ఞప్తి కి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన
- మున్సిపాలిటీకి రూ 84.24 కోట్ల రిలీజ్ చేసిన సీఎం
- రెండు మూడు రోజుల్లో జీవో రిలీజ్ గత పాలకులు అభివృద్ధి పేరిట కాగితాలే ఇచ్చారు

మేకర్తి దినపత్రిక జనవరి 06 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి

మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషిచేస్తున్నారు మెదక్ ను ఏడ్యూకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతాం సీఎం రేవంత్, ఎమ్మెల్యే రోహిత్ రావు లకు కృతజ్ఞతలు స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు మెదక్ నియోజకవర్గ. అభివృద్ధియే ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విజన్ అని,ఎమ్మెల్యే కృషి తో మెదక్ పట్టణాన్ని సుందరనందన వనంగా తీర్చిదిద్దుతామని మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తెలిపారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మెదక్ అభివృద్ధి కి నిధులు కోరరాని, సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రూ 84.24కోట్లు రిలీజ్ చేశారని, రెండు మూడు రోజుల్లో జీవో వస్తుందని త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు గత సర్కార్ అప్పులు. చేసినప్పటికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలిపారు.మెదక్ ను సుందర నందన వనంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే సంకల్పమన్నారు.మెదక్ అభివృద్ధి విషయంలో లో ఏలాంటి రాజీలేదన్నారు గత పాలకులు పిట్లం చెరువు ను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఎక్కడిపనులు అక్కడే ఆపేసి వెళ్లిపోయారని విమర్శించారు.పట్టణంలో కల్వర్టులు నిర్మించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమాయ్యారన్నారు.అభివృద్ధి పేరిట గత సర్కార్ కాగితాలు మాత్రమే రిలీజ్ చేసిందని, తాము మాటల్లో కాదు చేతల్లో పనులు చేసి చూపిస్తున్నామన్నారు.సీఎం మంజూరు చేసిన రూ 84.24 కోట్లు తోప్రతి వార్డులో రూ 2 కోట్ల తో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా అప్పగించినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు.గత పదేండ్ల లో పాలించిన పాలకులు మెదక్ అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మెదక్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు.మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కి పెద్ద మొత్తంలో నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే సఫలికృతులయ్యారని కొనియాడారు.కొత్తగా మెదక్ లో మున్సిపల్ షాపింగ్ కాశీప్లెక్స్ ను నిర్మిస్తామన్నారు.మెదక్ పట్టణానికి ఎన్ని నిదులైన ఇవ్వడానికి సీఎం సిద్ధంగా ఉన్నారని,ఎమ్మెల్యే నిధుల కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.మెదక్ లో రెండు కేబుల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.వ్యాపార రంగాన్ని ఎంకరేజ్ చేస్తున్నామని, తద్వారా మెదక్ లో షాపింగ్ మాల్స్ వెలుస్తున్నాయన్నారు.మెదక్ ను ఏడ్యూకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు కంకణబద్దులై ఉన్నారని తెలిపారు.పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయాంటే ఎమ్మెల్యే కృషి ఉందన్నారు.ఇంకా ఎన్నో షాపింగ్ మాల్స్ వచ్చేందుకు రెడీగా ఉన్నాయన్నారు.రూ 33కోట్లతో చర్చిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రూ 50 కోట్లతో పట్టణంలోని ఆయా వార్డుల్లో పనులు జరుగుతున్నాయన్నారు.ఏడుపాయాల్లో ను అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారుమున్సిపల్ ఏర్పాటు నుంచి ఇంత పెద్ద నిధులు రావడం మొదటి సారి అని తెలిపారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతా రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి ఆంజనేయులు, ముత్యం గౌడ్,బొజ్జ పవన్ తాహేర్ ఆలీ, గాడి రమేష్, దయా సాగర్, నితీష్, ఉమర్,దేవులా, ప్రవీణ్, నాగరాజు,అమిర్, బాలరాజ్ యాదవ్, స్వరూప, చింతల శ్రీను, ముజాంబిల్, మైసన్ తదితరులు ఉన్నారు.

# ఉద్యమనాయకుడు బద్ది హేమంత్ కుమార్ అస్తమయం.

మేకర్తి దినపత్రిక, జనవరి 06 ప్రతినిధి

మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో మహారాష్ట్ర నుండి ప్రత్యక్షంగా పరోక్షంగా పోరాటం చేసిన వారిలో బద్ది హేమంత్ కుమార్ అగ్రగణ్యులు.

అప్పుడు టిఆర్ఎస్ ముంబాయి అధ్యక్షునిగా , తెలంగాణ లింక్ అనే తెలుగు వీక్లీ న్యూస్ కు ఎడిటర్ గా విశిష్ట సేవలు అందించారు. అయితే తెలంగాణ రాష్ట్రం లోని కోరుట్ల కు చెందిన ఆయన న్యూ ముంబాయిలోని నెరూల్ లో నివాసం ఉండేవారు. అనేక బహుజన ఉద్యమాలకు కార్మిక సంఘాల ఉద్యమాలకు నాయకత్వం వహించి ముంబాయిలో తనకంటూ



ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు. తెలంగాణ మాజి ముఖ్యమంత్రి_.సి.ఆర్ గారితో సన్నిహిత సంబందాలు కలిగి ఉండి అనేక మందికి తన లేవల్లో సహాయ సహకారాలు అందించారు. కాగా గత కొన్ని సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీ సంబందిత వ్యాదితో నిన్న ఉదయం కోకిలా బెన్ హాస్పిటల్ ఆందేరిలో కన్నుమూసారు. ఈరోజు మధ్యాహ్నం నెరూల్ లోని తన ఇంటివద్ద బౌద్ధ సాంప్రదాయం ప్రకారం పార్థనలు జరిపి నెరూలోని స్మశానభూమిలో అంత్యక్రియలు జరిగాయి. బౌద్ధచార్య శశికాంత్ ఘాడే త్రిశరణం పంచశీల పద్యాలతో బుద్ధ వందనాలు చేశారు. హేమంత్ కుమార్ కు కడసారి వీడ్కోలు తెలుపడానికి అనేకమంది తెలుగు ప్రముఖులు అందులో ముఖ్యంగా బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు నాగెల్ల దేవానంద్ , బిఆర్ఎస్ ప్రముఖులు బొల్లె శివరాజ్ , దొనకొండ సంతోష్ , బి ఎస్ పి నాయకులు నాగ్ సేన్ మాల , తెలంగాణ సేవా సంస్థ నవి ముంబై అధ్యక్షులు వెలుగు లింగయ్య జనగం సైదులు ఉడుతల కొమరయ్య మందపల్లి లక్ష్మణ్ వంగాల కృష్ణ పున్నం వెంకన్న కన్నెబోయిన పరమేష్ తదితరులు హాజరయ్యారు. తన సేవలు బహుజన నాయకులు అందిరికీ ఒక ఆదర్శం అని బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు దేవానంద్ నాగెల్ల ఈ సందర్భంగా మాట్లాడారు.

నోట్ : పోటో పంపిస్తున్నాము

దేవానంద్ నాగెల్ల.అధ్యక్షులు బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ.

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టిఎఫ్) 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్

- ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్

మేకర్తి దినపత్రిక, జనవరి 06 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 2026 వాల్ క్యాలెండర్ ను మరియు టేబుల్ క్యాలెండర్ ను ఈరోజు గౌరవ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలోని ఉపాధ్యాయులంతా పదవ తరగతి



విద్యార్థుల సిలబస్ ను తొందరగా పూర్తిచేసి పరీక్షలకు ప్రిపరేషన్ ప్రారంభించి, ఈ సంవత్సరం మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రంలోనే మన జిల్లాను అగ్రగామిగా నిలపాలని అందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే భిన్నంగా ఈసారి పదవ తరగతి విద్యార్థుల కోసం విద్యాశాఖ అదనపు సమయాన్ని కేటాయించడం జరిగింది అని సీబీఎస్సీ తరహాలో విద్యార్థుల ప్రిపరేషన్ కి సమయం ఇవ్వడం వల్ల విద్యార్థుల యొక్క మానసిక ఆందోళన తొలగి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, కోనరావుపేట మండల అధ్యక్షుడు గాజంగి విష్ణు,రాష్ట్ర కౌన్సిలర్ మామిడాల రమేష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పులి ప్రవీణ్ కుమార్,రాష్ట్ర కౌన్సిలర్లు గోలి రాధకిషన్, ఇప్పకాయల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారులి

# రీజినల్ మేనేజర్ గారిని కలిసిన బిసి ఉద్యోగులు.

మేకర్తి దినపత్రిక, జనవరి 06 నిజామాబాద్ ఇంచార్జ్ నాగేష్.

ఈరోజు నిజామాబాద్ జిల్లా : ఆర్టిసి ఉద్యోగుల సంఘం సభ్యులందరూ రీజినల్ మేనేజర్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయం సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రీజనల్ అధ్యక్షులు లక్ష్మణ్ రీజినల్ సైక్రటరీ ఎస్ శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు చీఫ్ అడ్వైజర్ పి సాయిలు లీగల్ అడ్వైజర్ ఆకుల మహేందర్ మరియు మహిళా రీజినల్ జాయింట్ సెక్రటరీలు మంజుల ధనలక్ష్మ వాణి భాగ్య మరియు ఆర్మూర్ డిపో ప్రెసిడెంట్ బిఎస్ నారాయణ ఆర్మూర్ డిపో చైర్మన్ కే నాగేష్ వి ప్రసాద్ మెకానిక్ ఆర్ ఎం మేడం గారిని మరియు పిఓ మేడం గారిని శాలువాలతో సన్మానించడం జరిగింది



# హెూం గార్డ్ దేవయ్య కుటుంబానికి అండగా ఉంటాం - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

- హెూం గార్డ్ దేవయ్య అంతః క్రియలలో పాల్గొని,పార్థివ దేహానికి నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు
- జిల్లా పోలీస్ శాఖలో 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న దేవయ్య మరణం తీరనిలోటు.

మేకర్తి దినపత్రిక, జనవరి 0 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



దేవయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని,26 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ తెలియజేశారు.సోమవారం రోజున విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన దేవయ్య అంతః క్రియలలో పాల్గొని దేవయ్య పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది.స్వర్గస్తులైన దేవయ్య కు భార్య,నాలుగురు పిల్లలు ఉన్నారు.పోలీసు వ్యవస్థకు హెూం గార్డ్ దేవయ్య మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు నాగేశ్వరరావు, రవి, మొగిలి, ఆర్.ఐ కు మధుకర్,యాదగిరి, రమేష్, ఎస్.ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు

మేకర్తి దినపత్రిక, జనవరి 06 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ గారి ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, ఋూూూ శ్రీ.పి.లక్ష్మణాచారి గారి సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు గారు పాల్గొని విద్యార్థులకు చట్టాలు, పిల్లల హక్కులు, బాలపర్యవేక్షణ, బాల్య వివాహాలు, బాలల హక్కుల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం గాలి పటాలకు ఉపయోగించే చైనా మాంజాపై నిషేధం విధించిందని, కాటన్ దారాలు మాత్రమే వాడాలని అన్నారు.ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.చింతోజు భాస్కర్, న్యాయవాదులు శ్రీ.ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, శ్రీ.కుంట శ్రీనివాస్, శ్రీ.తవుటు మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ.ఆడెపు రాజేశం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు న్యాయ సేవాధికార సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు రహదారి భద్రత కార్యాచరణఉ2026పై రూపొందించిన వాల్ పోస్టర్లను కొనరావుపేట బస్ స్టాండ్ ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రహదారి భద్రతా నియమాలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు రహదారి భద్రతకు సహకరించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.

# ఈనెల 31 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు!



మేకర్తి దినపత్రిక జనవరి 06 హైదరాబాద్

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి తొలి రోజున పార్లమెంటు ఉభయ సభలు సమావేశమవు తాయి, ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ, ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనుం ది, తొలిసారిగా రాజ్య సభలో ఆదివారం రోజున బడ్జెట్ ప్రవేశ పెట్టడం చర్చం శానీయంగా మారింది,

ఈ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం కొన్ని కీలక బిల్లు లను ప్రవేశపెట్టే అవకాశం ఉంది దేశవ్యాప్తంగా ఒకే సారి ఎన్నికల నిర్వహించే విధానం వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుపై చర్చ జరగనుంది, 30 రోజులు జైల్లో ఉంటే సీఎం తోపా టు.. మంత్రులను పదవి నుంచి తొలగించే బిల్లులపై చర్చ జరగనుంది,

ఈ బిల్లు ప్రవేశపెట్టబడితే దేశ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**- నెల రోజుల్లో 280 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి**
**- ప్రతి ఎంపీడీఓ రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలి, లబ్దిదారులతో సమావేశం కావాలి**
**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో సమావేశం**

మేకార్తి దినపత్రిక, జనవరి ఉ 06 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశమయ్యారు. ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,408 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,571 ముగ్గు పోశామని, 4,544 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 3,193 ఇండ్లు గోడల లెవెల్ లో, 2,370 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.
ప్రతి ఎంపీడీఓ ప్రతి రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. తాను ఏదో ఒక మండలంలో ఆకస్మిక తనిఖీ చేస్తానని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి



అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు, ఫోన్ నంబర్లు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లబ్దిదారుల నుంచి ఇంటి నిర్మాణ పనుల అడ్వాన్స్ తీసుకొని వెళ్ళిపోయిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు వినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చిన దరఖాస్తులను ఆయా ఎంపీడీఓలు పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులకు అభినందన బోయినపల్లి మండలంలో 23 ఇందిరమ్మ ఇండ్లు, తంగళ్ళపల్లి మండలంలో 14 పూర్తి చేసిన ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులను అభినందించారు. మిగితా మండలాల వారు ప్రణాళిక ప్రకారం ఇండ్లను పూర్తి చేయించాలని సూచించారు. పూర్తి అయిన ఇండ్లను గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. రానున్న నెల రోజుల్లో జిల్లాలో మొత్తం 280 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, మండల ప్రత్యేక అధికారులు గీత, అఫ్జల్ బేగం, లక్ష్మరాజం, రవీందర్ రెడ్డి, హనుమంతు, షరీఫుద్దీన్, రామకృష్ణ, క్రాంతి, నజీర్ అహ్మద్, ఎంపీడీఓలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# కవిత కన్నీటికి విలువ ఎంత

మేకార్తి దినపత్రిక జనవరి 06 ప్రతినిధి
తెలంగాణ రాజకీయాల్లో కవిత కన్నీరు ఓ సంచలనం అనుకోవచ్చు. రాజీనామా చేసిన ఆమె మండలికి రావాలని అనుకోలేదు. కానీ ప్రత్యేకంగా వచ్చి సమయం తీసుకుని తన బాధ అంతా వెళ్లగక్కారు. ఈ క్రమంలో ఉబికి వస్తున్న కన్నీరును ఆపుకోలేదు. అదే సమయంలో ఆ కన్నీటి సాక్షగా తాను రాజకీయ శక్తిగా తిరిగి వస్తానని చాలెంజ్ చేశారు. కుటుంబంతో అన్ని బంధాలు తెంచుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇప్పుడు కవిత త్యాగానికి, కన్నీటికి ఎంత విలువ ఉంటుంది.. రాజకీయంగా ఈ కన్నీరు ఎంత మేర ఆమెకు ప్రజల మద్దతు లభించేలా చేస్తాయన్నదే ఇప్పుడు కీలక అంశం.

**కవిత ఇక సంపూర్ణంగా స్వతంత్ర నేత**

కల్వకుంట్ల కవిత ఇప్పుడు సంపూర్ణంగా స్వతంత్ర నేత. తాను కుటుంబంతో తెగదెంపులు చేసుకుంటున్నట్లుగా ప్రకటించారు . చాలా మందికి ఇప్పుడు



కాకపోతే కొద్ది రోజులకైనా కల్వకుంట్ల కుటుంబం అంతా కలసి పోతుందని అనుకుంటూ వస్తున్నారు. అలాంటి అవకాశమే లేదని కవిత తేల్చేశారు. తన సొంత రాజకీయాన్ని ప్రారంభిస్తున్నారు. ఇప్పటి వరకూ ఆమె కేసీఆర్ ను గౌరవించేవారు. ఇప్పుడు రాజకీయంగా ఎదుర్కోవడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే కేసీఆర్ ఫోటో లేకుండా జాగృతిని నడుపుతున్నారు. ఇక ముందు కేసీఆర్ పేరు కూడా ఉపయోగించుకునే అవకాశం ఉండదు.

**కవిత కన్నీళ్లు ఇక చాలా చోట్ల చూడొచ్చు !**

రాజకీయంగా ఉన్నత స్థానానికి ఎదగాలన్న ఆశనో లేకపోతే కుటుంబంలో తనపై చూపిన వివక్షనో.. మరో కారణమో కానీ కవిత బయటకు వచ్చేశారు. ఇక బీఆర్ఎస్ లో ఆమె కలిసే అవకాశం లేదు. సొంత రాజకీయాలు చేయాలని డిసైడయ్యారు. ఇప్పుడు ఆమె బలంగా నిలబడాలంటే ఉండాల్సింది ప్రజల మద్దతు. కవిత తనపై సానుభూతి చూపించాలనేలా పక్కా ప్లాన్ తోనే రంగంలోకి దిగారు. రాజకీయాల్లో సానుభూతిని మించిన అస్త్రం ఉండదు. ఆ అస్త్రాన్ని వ్యూహాత్మకంగా ప్రయోగించారు. కుటుంబంలో ఒంటరిని చేశారని.. బయటకు గెంటేశారని ఆమె కన్నీరు పెట్టుకున్నారు. ఇక ముందు ఆమె చాలా చోట్ల కన్నీరు పెట్టుకునే అవకాశాలు ఉండవచ్చు. అయితే ప్రజలు ఎలా స్పందిస్తారన్నదే కీలకం.

**కవిత ప్రభావం ఎంత పెరిగితే బీఆర్ఎస్‌కు అంత ముప్పు**

ఇప్పటికి ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే కవిత గెలవకపోచ్చు కానీ.. బీఆర్ఎస్ ను మాత్రం ఖచ్చితంగా ఓడించగలరు. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో రెండు, మూడు శాతం ఓట్లు చీల్చినా బీఆర్ఎస్ కు జరిగే నష్టం అంచనా వేయడం చాలా కష్టం. పంచాయతీ ఎన్నికలనే తీసుకుంటే ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ చాలా నష్టపోయినట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. రానున్న రోజుల్లో మరింత గడ్డు పరిస్థితి ఎదుర్కోవడం ఖాయమే. కవిత చాలా సీరియస్ గా రాజకీయాలు చేయాలనుకుంటున్నారు. ఆమె రాజకీయాలుఎంత క్లిక్ అయితే.. బీఆర్ఎస్ పార్టీ విజయానికి అంత దూరమవుతూ ఉంటుంది. కవిత తనను అవమానించిన బీఆర్ఎస్ పార్టీపై పగ తీర్చుకోవడం వరకూ సక్సెస్ అవుతారు. తాను గెలవడం..లేదా కింగ్ మేకర్ అవడం అన్నది మాత్రం ముందు ముందు జరిగే రాజకీయ పరిణామాల బట్టి ఉండవచ్చు.

## అస్వస్థత తో మరోసారి ఆస్పత్రిలో చేరిన సోనియాగాంధీ!

మేకార్తి దినపత్రిక, జనవరి 06హైదరాబాద్:
కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఆస్పత్రిలో చేరారు. స్వల్ప అనారోగ్యంతో దిల్లీలోని సర్ గంగారామ్? ఆస్పత్రిలో చేరినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని, ఛాతీ వైద్యుల అబ్జర్వేషన్?లో ఉన్నట్లు వెల్లడించాయి. సాధారణ చెకప్? కోసం ముఖ్యంగా దిల్లీలో కాలుష్యం కారణంగా దగ్గుతో ఆస్పత్రిలో చేరినట్లు వివరించాయి. కాంగ్రెస్? పార్లమెంటరీ



పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సోమవారం రాత్రి 10 గంటలకు దిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరారు. ఆమె శ్వాస సంబంధిత సమస్యలతో ఆమె ఆస్పత్రి కి రావడంతో వెంటనే పరీక్షలు చేశాం. చల్లటి వాతావరణంతో పాటు వాయు కాలుష్యం వల్ల ఆమెకు బ్రాంకైల్? ఆస్తమా వచ్చింది. ముందు జాగ్రత్తగా ఆమెను ఛాతీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచాం. ప్రస్తుతం ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. యాంటీ బయాటిక్?తో పాటు ఇతర మందులకు ఆమె మంచిగా సహకరిస్తు న్నారు. ఆమెను డిఛార్జ్ చేసే విషయాన్ని వైద్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. సుమారు ఒకటి లేదా రెండు రోజుల్లో సోనియా గాంధీ డిఛార్జ్ అయ్యే అవకాశం ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

## ఏపీ పోలీసులు బావిలోకి దూకి చావండి

మేకార్తి దినపత్రిక జనవరి 6 ప్రతినిధి



ఏపీ : మాజీ మంత్రి రోజా ఏపీ పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దేశంలో అట్టడుగు స్థాయిలో ఏపీ పోలీస్ శాఖ ఉందన్నారు. పోలీసులను చూసి అందరూ నవ్వుతున్నారని.. వీరంతా నీళ్లు లేని బావిలోకి దూకి చావాలని కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం నివేదికను చూసి సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత సిగ్గుపడాలని హాట్ కామెంట్స్ చేశారు.

## రూ.50 వేల లంచం తీసుకుంటూ తహసీల్దార్ పట్టివేత ఉ తెలంగాణ ఏసీబీ సంచలనం

మేకార్తి దినపత్రిక, జనవరి 06 కామారెడ్డి జిల్లా ప్రతినిధి
కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఫిర్యాదుధారుని నాన్న గారి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని, ఫిర్యాదుధారుని పేరు మీద రికార్డులు మార్పు చేయడానికి అనుకూలంగా సంబంధిత అధికారులకు నివేదిక పంపేందుకు తహసీల్దార్ శ్రీనివాసరావు రూ. 50,000/- లంచం డిమాండ్



చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ లంచం మొత్తాన్ని ఒక ప్రైవేటు వ్యక్తి అయిన చిన్నూరి అజయ్ సహాయంతో స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సమాచారం అందుకున్న తెలంగాణ ఏసీబీ అధికారులు ముందస్తుగా వల వేసి, లంచం లావాదేవీ జరుగుతున్న సమయంలో దాడి చేసి తహసీల్దార్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రభుత్వ సేవల కోసం లంచం అడిగే ఏ ప్రభుత్వ ఉద్యోగిపై అయినా కఠిన చర్యలు తప్పవని ఏసీబీ హెచ్చరించింది.

## నేపాల్ లో తీవ్ర ఆందోళనలు.. సరిహద్దును మూసేసిన భారత్

మేకార్తి దినపత్రిక,
నేపాల్ లో ఆందోళనలు చెలరేగడంతో భారత్ అప్రమత్తమైంది. మతపరమైన ఘర్షణల నేపథ్యంలో భారత్-నేపాల్ సరిహద్దును తాత్కాలికంగా మూసివేసి, ఎమర్జెన్సీ సేవలు మినహా



సీమాంతర కదలికలపై ఆంక్షలు విధించింది. ధనుశా జిల్లాలో ప్రార్థనా మందిర ధ్వంసానికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో పర్సా, రాహౌల్ తదితర ప్రాంతాల్లో నిరసనలు చెలరేగాయి. కొన్ని చోట్ల హింసకు దారితీయడంతో అధికారులు కర్ఫ్యూ విధించారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం

మేకార్తి దినపత్రిక జనవరి 6
గంగాదేవిపల్లెకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ గూడ సంతోష్ కుమార్ (46) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వరంగల్ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, పనిమీద వరంగల్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ధర్మారం





వైన్ షాప్ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న సంతోష్ కుమార్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద స్థలంలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఏకైక ఆదారమైన సంతోష్ కుమార్ మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనతో గంగాదేవిపల్లెతో పాటు ఆర్టీసీ ఉద్యోగులలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మృత్యువు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన పగడాల

మేకార్తి దినపత్రిక జనవరి 6
పరకాల నియోజకవర్గం 15వ డివిజన్ గొర్రెకుంట వాస్తవ్యులు లాదెళ్ల నీలమ్మ జన్ను సుధాకర్ ఇటీవల మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ



సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లాదెళ్ల ప్రభాకర్ గీసుగొండ మండల్ అధ్యక్షులు కొంగర రవి నరేండ్ల రాము పిల్లల రవీందర్ గౌడ్ బీజేవైఎం నాయకులు రవి వర్మ 164బూత్ అధ్యక్షులు అన్వేష్ శ్యామ్ కొట్టే ప్రశాంత్ లాదెళ్ల సంధ్య కొట్టే భవాని రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు గురి చేస్తున్నా హాస్టల్ వార్డెన్


పేపర్ లో న్యూస్ వేస్తే కేసు పెడుతా

మేకార్తి దినపత్రిక జనవరి 6



నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం చెంచుగూడెం లో ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాల లో ఆదివారం వచ్చిందంటే చాలు చదువుకొా వలసిన విద్యార్థులతో చపాతీలు మరియు బొండలు చేయిస్తున్నారు మధ్యాహ్నం తరువాత హాస్టల్ ఆవరణం లో గడ్డి పికే పనులు హాస్టల్ వార్డెన్ చేయిస్తున్నారు అని న్యూస్ పేపర్ లో వార్త వేస్తే మా హాస్టల్ లో ఆడపిల్లలతో మేము బాత్ రూమ్ లో ఉన్నప్పుడు వచ్చారు అని చెప్పించి మీ మీద కేసు పెట్టిస్తాను అని జర్నలిస్టులకు వార్నింగ్ ఇచ్చారు. అంతే కాకుండా వార్డెన్ తన కూతురు గర్భవతి కావడంతో ఇంట్లో పని చేయడానికి హాస్టల్ విద్యార్థి జ్యోతి (ఎడవ తరగతి) ని తీస్కుల్లి పది రోజుల తర్వాత మళ్లీ విద్యార్థి సొంత ఊరు అయిన బల్మూర్ లో వదిలేసి వచ్చిన విషయం ఈ రోజే తెలిసింది. ఇలాంటి పనులకు పాల్పడిన వార్డెన్ ని వెంటనే విధుల నుండి తొలగించాలని జర్నలిస్టు డిమాండ్ చేశారు. అంతే కాకుండా జర్నలిస్టు తో నీలాంటి వాళ్లను చాలా మందిని చూశాను నీ చేతనైనది చేసుకొా అని చెప్పడం గమనార్హం. పై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కూడా మద్దతు తెలిపారు.

## రేపు ఖమ్మం జిల్లా పర్యటనకు కేటీఆర్



మేకార్తి దినపత్రిక, జనవరి 06 ప్రతినిధి
రేపు అనగా బుధవారం (07-01-2026) ఖమ్మం జిల్లాలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారు..
పార్టీ భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు..వేదిక - జిల్లా బిఆర్ఎస్ పార్టి కార్యాలయం (11:00)

# 15వ డివిజన్ గొర్రెకుంట నుండి భారీగా బీజేపీ పార్టీలోకి చేరికలు

మేకార్తి దినపత్రిక జనవరి 6



పరకాల నియోజకవర్గం 15వ డివిజన్ గొర్రెకుంట వాస్తవ్యులు విశ్రాంత హైకోర్టు న్యాయవాది పిడుగుల రాజేష్ సుధమల్ల రమేష్ పిల్లల రాధాకృష్ణ లాదెళ్ల మహేష్ సదానందంగౌడ్ ఏకుల ప్రభాస్ డివిజన్ అధ్యక్షులు లాదెళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నేడు భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది వారికి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల్ అధ్యక్షులు కొంగర రవి నరేండ్ల రాము పిల్లల రవీందర్ గౌడ్ బీజేవైఎం నాయకులు రవి వర్మ 164బూత్ అధ్యక్షులు అన్వేష్ శ్యామ్ కొట్టే ప్రశాంత్ లాదెళ్ల సంధ్య కొట్టే భవాని రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గోదాసి చిన్న పుట్టినరోజున మెగా హెల్త్ క్యాంప్

మేకార్తి దినపత్రిక జనవరి 6



కాంగ్రెస్ ఓబీసీ సేవాదళ్ రాష్ట్ర నాయకులు గోదాసి చిన్న పుట్టినరోజు సందర్భంగా 16వ డివిజన్ గరీబ్‌నగర్‌లో సోమవారం గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. లక్ష్మ గణపతి ఐ కేర్ హాస్పిటల్, శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్, అంబేద్కర్ మెమోరియల్ చారిటబుల్ హాస్పిటల్‌ల సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా సుమారు 400 మంది ప్రజలు పాల్గొన్నారు. ఇందులో కంటి సమస్యలతో ఉన్న 100 మందికి హైదరాబాద్‌లో ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. 50 మందికి దంత చికిత్సలు, మందులు అందించారు. జనరల్ ఓపి ద్వారా వచ్చినవారికి ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి గుర్తింపుగా గోదాసి చిన్నను అభిమానులు గజమాలతో సత్కరించి అంబేద్కర్ మోమెంటోతో గౌరవించారు. జాన్‌పాక్, ధర్మారం గ్రామాల్లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్మ దశ దిశ కర్మ లో పాల్గొన్న మండి పూర్ణిమ



మేకార్తి దినపత్రిక జనవరి 6

భద్రాద్రి కొత్తగూడెం పీనపాక మండలం జానంపేటకు చెందిన సంఘం కొండయ్య తల్లి సంఘం లక్ష్మ దిశ దిశ కర్మలో మండి పూర్ణిమ పాల్గొని వారి ఆత్మ శాంతించాలని అన్నారు లక్ష్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా మేము అండగా ఉంటామని వారికి ఏ అవసరం వచ్చినా కూడా మేము అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని వారి కుటుంబం బాగోగులు మేము చూసుకుంటామని అన్నారు లక్ష్మ లేకపోవడం గ్రామంలో చాలా బాధాకరంగా ఉంది. వారి మరణాన్ని గ్రామం ఇప్పటివరకు కూడా జీర్ణించుకోలేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని కొనినాడినారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మండి పూర్ణిమ ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండి బిక్షపతి గ్రామ సర్పంచి పూనం ఉమా ఖాదర్ బాబు ఎక్స్ ఎంపిటిసి పోలిశెట్టి హరీష్ పోలిశెట్టి లక్ష్మ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన రంగుల మహోత్సవం



మేకార్తి దినపత్రిక జనవరి 6

శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారు సహదేవతామూర్తుల రంగుల మహోత్సవం తెల్లవారుజామున వైభవంగా ప్రారంభమైంది. ముందుగా పాపమాంబ వంశీయులుత రాసి బోనం మేళ తాళాలు మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతామూర్తులకు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 6.11 అమ్మవారిని రంగుల మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్మాణ అధికారి మహేశ్వర్ రెడ్డి ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు

# జానపద నవయుగ మణికంఠ కోలాటం కోలాట కళా నృత్య వైతాళికుడు మణికంఠ గురువు







మేకార్తి దినపత్రిక జనవరి 6

జగయ్యపేట పట్టణంలోని ఈరోజు జానపద నవయుగ మణికంఠ కోలాటం కోలాట కళా నృత్య వైతాళికుడు మణికంఠ గురువు ఆధ్వర్యంలో కోలాటం బృందాలు వర్ధిల్లుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో స్వామి వారి సేవలో పాల్గొంటూ వినూత్న ప్రదర్శనల్లో మణికంఠ కోలాటం కళాకారులు జగ్గయ్యపేట కోదాడ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో జానపద కళలకు పూర్వవైభవనం తీసు కురావాలన్న సదాశయంతో ఉన్నత విద్యా వంతులు కళాభిమానులు కళాకారులు సంకల్పంతో చేస్తున్న ప్రయత్నాలు సఫలీ కృతమవుతున్నాయి ఆధ్యాత్మిక మానసిక ఉల్లాసంతో కళలకు పునరుత్తేజం తీసుకొస్తున్నారు జగ్గయ్యపేట కోదాడ సూర్యాపేట నందిగామ ఖమ్మం కొత్తగూడెం కేంద్రంగా తెలుగు రాష్ట్రాల పరిధిలో మహిళా కోలాటంలో 188 బృందాలతో మణికంఠ కోలాటం ఏర్పాటు చేశారు మాస్టర్ మణికంఠ శిక్షణలో రాష్ట్రాల పరిసర ప్రాంతాలకు చెందిన కళాకారులు ఇందులో ఉన్నారు ముందు తరాలకు ఆదర్శంగా ఉంటూ వివిధ పండుగ పర్వదినం సందర్భంగా వినూత్నంగా ప్రదర్శించిన నీరాజనాలు ప్రశంసలతో జ్ఞాపికలను అవార్డు అందుకున్నారు ఆధ్యాత్మిక పుణ్యక్షత్రాల్లో అన్నమయ్య శివనామ గోవిందుని కీర్తనలతో ఆకట్టుకునేవిధంగా కళాభిమానులను మెప్పిస్తున్నారు తితిదే ఆలయాల మెట్లోత్సవాల్లో ఆరాధన ఉత్సవాలలలో బ్రహ్మోత్సవాలలో ఆధ్యాత్మిక విశేషాలు సందర్భంగా బృందంలోని మహిళలు వెళ్లి కోలాటం ప్రదర్శనలతో రాణిస్తున్నారు మణికంఠ కోలాటం వర్ధిల్లుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో స్వామి వారి సేవలో ఏకరూప వస్త్రధారణతోపాటు చక్కగా ప్రదర్శించారు జగడపు చనువుల జాజర గోవిందా నామాలు తో అదివో అల్లదివో పల్లవి చరణంలో కోలాట కర్రలతో వివిధ భంగిమల అభి నయంతో అభినయిచడంతో కళాభిమానులు హర్షధ్వనులతో ప్రత్యేక గుర్తింపు ఆనందదాయకం జ్యోతి టీచర్ కోలాటం అనేది ఆరోగ్యానికి చాలా మంచిది ఆట చక్కగా ఆడుతూ పాడుతూ నృత్యం చేస్తారు ఈ కళా ముందుతరాలకు అందించిన విధంగా మరుగున పడిపోతున్న కళలను అందించేందుకు కృషి చేస్తున్న శ్రీ మణికంఠ నవయుగ కోలాటం గురువు ప్రత్యేక ధన్యవాదాలు ముఖ్యంగా కోలాటం ఆడుతుంటే చాలా సంతోషంగా ఉంటుంది ప్రస్తుతం ఈ రోజుల్లో టీవీ సెల్ ఫోన్ మీడియా ఎక్కువ ఉన్న తరుణంలో శారీరక వ్యాయామం కోసం ఈ కోలాటం చేయాలని ఉపయోగపడుతుంది మేమందరం ఒక బ్యాచ్ గా ఏర్పడి కోలాటం నేర్చుకొని తిరుపతి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కోలాటం ప్రదర్శన చేయడం జరిగింది చాలా సంతోషంగా హ్యాపీగా ఫీల్ అయ్యాం నా పేరు చంద్రకళ కోలాటం అనేది ఒక తెలుగు సాంప్రదాయ జానపద నృత్యం కోలా అంటే కర్ర ఆటం అంటే ఆట నృత్యం కోలాటం వలన శారీరకంగా మానసికంగా సామాజికంగా ఎన్నో లాభాలు ఉన్నాయి 1ఇది శరీరానికి మంచి వ్యాయామం కాళ్లు చేతులు నడుము భాగాలు బలపడతాయి రక్త ప్రసరణ జరిగి ఆరోగ్యంగానూ బరువు తగ్గి యవ్వనంగానూ కనిపిస్తారు 2 మానసికంగా ఒత్తిడిని తగ్గించి మనసును ప్రశాంతంగా ఉంచుతుంది ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతాయి. ఆనందం, ఉత్సాహం పెరుగుతాయి 3 స్నేహ బంధాలు ఏర్పడతాయి బృంద భావన పెరుగుతుంది బృందం లో పనిచేయడం వలన సహకారం ఐక్యత పెరుగుతాయి పిల్లలు పెద్దలు కలిసి ఆడటం వలన తరాల మధ్య అనుబంధం పెరుగుతుంది. పెద్దలు చేసే మంచి పనులను పిల్లలు గమనించడం అనుకరించడం వలన మంచి పౌరులుగా తయారవుతారు 4 గ్రామంలో జరిగే పండుగలు వేడుకలు ఉత్సవాలలో పాల్గొనడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను తరువాతి తరాల వారికి అందించుటకు దోహదపడుతుంది.5. కుల మత భేదాలు లేకుండా అందరూ ఐకమత్యంగా ఉంచుటకు కోలాటం ఎంతో దోహదపడుతుంది నా పేరు రాధిక అశోక్ రావు కోలాటం అనేది ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కేరళ రాష్ట్రాలకు చెందిన ఆటగా మొదలై క్రమంగా మన దక్షణ భారతదేశమంతటా ఎంతో ప్రసిద్ధి చెందింది

నేను ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీలో జరిగే కోలాటం క్లాసులో రెండవ బ్యాచ్‌లో చేరాను మొదటి బ్యాచ్ మిస్ అయ్యానని మొదట చాలా బాధపడ్డాను కానీ నా కోసం సార్ ప్రత్యేకంగా కొత్త బ్యాచ్ ప్రారంభించి ఈ కోలాటం నేర్పించారు. అందుకు సార్‌కి నా ప్రత్యేక కృతజ్ఞతలు కోలాటం అనేది ఎంతో ఓపికతో ఏకాగ్రతతో ఆడే ఆట ఇందులో ప్రతి కొప్పు ఎంతో ఆసక్తికరంగా ఆనందంగా ఉంటుంది. నాకు అత్యంత ఇష్టమైన కొప్పులు వర కత్తెర మరియు జడ కొప్పు వీటిని మేము ఎంతో చక్కగా నేర్చుకున్నాము.రోజూ గడిపే ఆ 2 గంటల సమయం ఎలా గడిచిపోయేదో అసలు తెలిసేది కాదు. ఇది శారీరక దృఢత్వానికి (బాడీ ఫిట్నెస్) మాత్రమే కాకుండా స్నేహితులందరితో కలిసి ఆడటం సార్ చెప్పే ఎన్నో కొత్త విషయాలు నాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి ఇప్పుడు ఈ కోలాటం క్లాసులు పూర్తవుతున్నాయంటే ఏదో కోల్పోతున్నాననే భావన కలుగుతోంది ఏది ఏమైనా సార్ మీకు పేరుపేరునా నా ధన్యవాదాలు ఈ కోలాటం కళ విజయవంతంగా ముందుకు సాగాలని శ్రీ మణికంఠ కోలాటం బృందాలు మరెన్నో విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను జై శ్రీ మణికంఠ కోలాటం జయహో శ్రీ మణికంఠ కోలాటం నా పెరు సునీతా శ్రీనివాస్ కోలాటంతో ఆయుషు ఆరోగ్యం మేము శ్రీ రామాంజనేయ కోలాట భజన బృందంలో మణికంఠ సైదులు మాస్టర్ ఆధ్వర్యంలో కోలాటం నేర్చుకోవడం జరిగింది. ఇందులో మాకు మంచి వ్యాయామం ఉల్లాసం సంతోషం కలిగింది అందరి కలయిక వల్ల మేము మా యొక్క ఆరోగ్యము చాలా చక్కగా హుషారుగా ఉండగలుగుతున్నాము

ఈ కోలాట ప్రదర్శన మాకు మంచి ఆరోగ్యంతో పాటుగా మా యొక్క ఆయుష్షును కూడా పెంచిందని మేము భావిస్తున్నాను మేము ఇంత చక్కగా ఉండటానికి కోలాటమే అని మేము అనుకుంటున్నాము ఈ కోలాటం వలన మేము అందరం కలిసి సంతోషంగా ఉల్లాసంగా మా యొక్క రోజువారి జీవితాన్ని గడుపుతున్నాము ఇప్పుడు మేము ఏ పని చేసినా ఎంత దూరం నడిచిన మాకు అలసట అనేది తెలియదు దీనికి కారణంకోలాటం మీరందరూ కూడా కోలాటం నేర్చుకొని మన యొక్క సంస్కృతిని సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుచున్నాము

# ఎంజీఎం కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

– సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి హామీ



మేకార్తి దినపత్రిక జనవరి 6

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఐఎన్‌టీయూసీ 3194 ఎంజీఎం బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించిన 2026 నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ అతిథిగా హాజరై డా. హరీష్ చంద్రారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, ఎంజీఎం ఆసుపత్రిలో 300 ఓసీస్ కింద పనిచేస్తున్న 127 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత ఫైల్ జిల్లా కలెక్టర్ వద్ద పెండింగ్‌లో ఉందని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ రేడియోగ్రాఫర్ వేణుగోపాల్ దాస్‌కు 'డే డ్యూటీ' కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన డా. హరీష్ చంద్రారెడ్డి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు, ఐఎన్‌టీయూసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు



మేకార్తి దినపత్రిక జనవరి 6

ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి, శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప దీక్షదారులకు భిక్ష కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర స్వాములకు,అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.దీక్షదారులు సాంప్రదాయబద్ధంగా కూర్చొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సుల తో గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షంచారు. భిక్ష కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి, ఉప సర్పంచ్ భాష బోయిన పైడిద్ద, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ప్రముఖ న్యాయవాది టింగిల్కారి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు తణుగల సందీప్ , భయ్యా కుమారస్వామి, కోల రమేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అయ్యప్పఉవెంకటేశ్వర స్వామి దీక్షదారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'సలార్' తర్వాత ఓజీ ది గ్రేట్ : శ్రీయా రెడ్డి





ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా ఓజీ రాక కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈ నెల చివరిలో సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దే కాల్ హిమ్ ఓజీ– ఈ సీజన్ మోస్ట్ అవైటెడ్ చిత్రంగా సంచలనాలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటించిన శ్రీయా రెడ్డి మాట్లాడుతూ.. -సలార్ తర్వాత ఇటీవల కాలంలో పోషించిన అత్యంత ప్రామాణికమైన నటప్రదర్శన ఓజీలో చూస్తారని తెలిపారు. ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. ఇది కమర్షియల్ డ్రామా అయినా కానీ, నా లుక్స్– పెర్ఫార్మెన్స్ రెండింటిలోనూ వాస్తవానికి దగ్గరగా ఉండటం సంతోషాన్నిచ్చిందని తెలిపింది.945 మందికి ఫుడ్ పంపిణీ వయసు, శరీరం బయటికి కనిపించే ప్యాకేజీలను నేను చూడను.. నేను ప్రామాణికమైన, అర్థవంతమైన, ఎగ్జయిట్ చేసే పాత్రలను పోషించగలిగినంత కాలం పాత్ర వయస్సు లేదా శారీరక స్వరూపం పట్టించుకోను అని తెలిపారు. కాంప్లికేటెడ్ లేదా డీటెయిల్డ్ పాత్రలను ఇష్టపడతానని అన్నారు. ప్రభాస్ సలార్ చిత్రంలో రాధా రామ మన్నార్ అనే డెప్త్ ఉన్న పాత్రలో నటించింది. ఓజీలో పాత్ర అంతకుమించి అలరిస్తుందని శ్రీయా రెడ్డి ప్రామిస్ చేస్తున్నారు. ఓజీలో పవన్ ఓజాస్ గంభీర అనే పాత్రలో నటిస్తున్నారు. విదేశాల నుంచి ముంబైకి భారీ మిషన్‌పై వచ్చే గ్యాంగ్ స్టర్ గా పవన్ నటిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ మహిళా కథానాయికగా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్ ఓమి భావు పాత్రలో నటించారు. థమన్ సంగీతం అందించిన మూడు పాటలు విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది.

## అమరన్ తో భారీ హిట్.. కానీ ఇప్పుడు నో సౌండ్.



రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్.. రీసెంట్ అమరన్ మూవీతో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. 2014లో జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఆ సినిమా ఆడియన్స్ ను విపరీతంగా అలరించింది. రూ.335 కోట్లు సాధించింది. ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్ ఓటీటీలోకి వచ్చి కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో శివకార్తికేయన్ అప్ కమింగ్ చిత్రాలపై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆయన మదరాసి మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమా విడుదల కానుంది. యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా మదరాసిని ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై ఎన్. శ్రీలక్ష్మి ప్రసాద్ నిర్మించారు. అయితే అమరన్ వంటి విజయం తర్వాత శివకార్తికేయన్ నటిస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్, అభిమానులు అంతా అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో ప్రముఖ దర్శకుడు మురుగదాస్ కు కమ్ బ్యాక్ మూవీ అవుతుందని అంచనా వేశారు. ఎందుకంటే తుపాకీ, కత్తి, గజినీ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ను సొంతం చేసుకున్న ఆయన.. కొంతకాలంగా సరైన హిట్ ను అందుకోలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు మదరాసితో అలరిస్తారని.. కమ్ బ్యాక్ ఇస్తారని సినీ ప్రియులు ఊహించారు. అదంతా బాగానే ఉన్నా.. ఇప్పుడు సినిమాపై ఎలాంటి సౌండ్ లేదు. రిలీజ్ కు మరికొన్ని గంటల సమయమే ఉన్నా.. పెద్దగా మూవీ సందడి కనపడడం లేదు. తెలుగులో అలా అనుకుంటే కోలీవుడ్ లో పరిస్థితి అలాగే ఉంది. అక్కడ ఆయనకు మంచి క్రేజ్ ఉన్నా కూడా సినిమాపై బజ్ యావరేజ్ గా ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అమరన్ తో రూ.300 కోట్ల హిట్ అందుకున్నా ఇప్పుడు సౌండ్ లేకపోవడం గమనార్హం. ఆ రేంజ్ హైప్ లేకపోవడం కాస్త కలవరపెట్టే విషయం. దీంతో అమరన్ కు వచ్చిన ఓపెనింగ్స్.. ఇప్పుడు రావడం కష్టంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మౌత్ టాక్ పాజిటివ్ గా.. స్ట్రాంగ్ గా ఉంటే తప్ప సాలిడ్ వసూళ్లు రాబట్టదని అంచనా వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో.. సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## మరీ ఇంత 'ఎ' కంటెంట్ అవసరమా..?




ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడు తున్నారు. కమర్షియల్ సినిమా అంటే మినిమం యూ/ఎ సర్టిఫికెట్ ఉండాల్సిందే అనేది ప్రస్తుత మాట. ఇక పెద్ద హీరోలు, ఇంకాస్త గట్టి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటే ఎ సర్టిఫికెట్ రావాల్సిందే. గతంలో తమ సినిమాలకు ఎ సర్టిఫికెట్ వస్తే ఎక్కడ ఫ్యామిలీ ఆడియన్స్ దూరం అవుతారో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం సినిమా వారి తీరు మారింది. ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. హింసాత్మక సన్నివేశాలు, రక్తపాతం కనిపించే సన్నివేశాలు ఈ మధ్య కాలంలో సినిమాల్లో చాలా కామన్ అయింది. ఒకప్పుడు ఎ సినిమా అంటే అడల్ట్ కంటెంట్ మూవీ అనేది. కానీ ఇప్పుడు యాక్షన్ సీన్స్ కి కూడా ఎ ఇస్తున్నారు అంటే ఏ స్థాయిలో హింసను ఆ సినిమాల్లో చూపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బాలీవుడ్ నుంచి మరో భారీ యాక్షన్ మూవీ.. ఆ మధ్య వచ్చిన కొన్ని యాక్షన్ సినిమాలకు ఎ సర్టిఫికెట్ రావడం ద్వారా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. బాలీవుడ్‌తో పోల్చితే ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియాలో ఎక్కువగా హింస ఉంది. సింపుల్ సినిమాలు తీసే మలయాళం ఇండస్ట్రీ వారు సైతం ఎ సినిమాలను తీస్తున్నారు అంటే ఏ స్థాయిలో ప్రేక్షకులు యాక్షన్‌ను ఇష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. హింసాత్మక సన్నివేశాలను కొందరు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు.. కొందరు నార్మల్‌గా తీసుకుంటారు. ఓవరాల్‌గా హింస ఉండటం వల్ల పబ్లిసిటీ దక్కుతుంది, అంతే కాకుండా ప్రేక్షకుల అటెన్షన్‌ను ఎక్కువగా దక్కించుకోవచ్చు. అందుకే ఎ కంటెంట్ సినిమాలు ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లోనూ కామన్ అవుతున్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టైగర్ ష్రాఫ్ హీరోగా బాఘీ 4 మూవీ బాలీవుడ్ నుంచి రాబోతున్న బాఘీ ఫ్రాంచైజీ మూవీ బాఘీ 4 పై అంచనాలు భారీగా ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న బాఘీ ఫ్రాంచైజీ సినిమాలకు ఏమాత్రం తీసి పోకుండా బాఘీ 4 సినిమాను రూపొందించారు. కానీ ఇప్పటి వరకు లేని విధంగా బాఘీ 4 సినిమాలో హింసాత్మక సన్నివేశాలు చాలానే ఉన్నాయట. సెన్సార్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం సినిమాలోని కొన్ని సీన్స్‌ను చూసి మరీ ఇంత హింస అవసరమా అన్నట్లుగా ప్రశ్నించారట.

## విలనీగా అనుష్క సిద్ధం..ఛాన్స్ తీసుకునేది ఎవరు?



స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. 'అరుంధరి', 'భాగమతి' లాంటి చిత్రాల్లో సోలో నాయికగా సత్తా చాటడం చూసాం. %-%బాహుబలి%-% ఫ్రాంచైజీలో యువరాణిగా అలరించింది. టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలందర్నీ కవర్ చేసింది. చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తప్ప అందరితో నటించింది. కమర్శియల్ హీరోయిన్ గా అనుష్క కొత్తగా సాధించాల్సింది ఇక్కడేం లేదు. వైవిధ్యమైన చిత్రాలు..పాత్రలతో ప్రయోగాలు చేయడం తప్ప! అంతకు మించి స్వీటీ తెపై చెప్పాల్సింది ఏమీ లేదు. రొటీన్ పాత్రలతో బోర్ ఫీలైన నటి: అందుకే తనలో రెండవ కోణాన్ని తెరపైకి తేవడానికి తాను కూడా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. హీరోయిన్ పాత్రలు పోషించి తాను కూడా బోర్ ఫీలవుతుంది. అందుకే వాటికి భిన్నంగా ఉండే ప్రతి నాయిక పాత్రలు పోషించాలని ఉందన్న విషయాన్ని ఓపెన్ గా షేర్ చేసింది. అవును ఈ సంగతి తానే స్వయంగా రివీల్ చేసింది. వెండి తెరపై విలనీగా అలరించాలని ఉందని మనసులో మాటను బయట పెట్టింది. ఈ తరహా పాత్రలకు అనుష్క అన్నిరకాలుగా అర్హురాలే. ఎత్తుకు ఎత్తు..బరువుకు బరువు గల నటి. వాళ్లిద్దరి తర్వాత ఆమె: ప్రతి నాయిక ఆహార్యంలోనూ అదిరిపోతుంది. ఆమె ఇమేజ్ కు తగ్గ విలనీ పాత్ర పడిందంటే? అందులో అనుష్క మంచి నటిగా ఆరితేరుతుంది. అసలే టాలీవుడ్ లో విలన్ల కొరత ఉండనే ఉంది. అందులోనూ లేడీ విలన్లు అంటే ఒక్కరూ కూడా కనిపించదరు. అనుష్క లాంటి నటి విలన్ అయితే చాలా మందిని రీప్లేస్ చేస్తుంది. మేల్ విలన్స్ ను చూసి చూసి తెలుగు ప్రేక్షకులు కూడా బోర్ ఫీలవుతున్నారు. రమ్య కృష్ణ తర్వాత నీలాంబరి రేంజ్ లో ఎవరూ సక్సెస్ అవ్వలేదు. ఎవరు తీసుకుంటారా ఛాన్స్: ఆ తర్వాత కొంత మంది నటీమణులు నెగిటివ్ పాత్రలు పోషించారు గానీ పెద్దగా పండలేదు. రమ్యకృష్ణ తర్వాత తమిళ నటి వరలక్ష్మి కొన్ని చిత్రాల్లో ది బెస్ట్ పెర్ఫార్ మెన్స్ తో అదర గొట్టింది.

## కూలీ ఓటీటీలోకి వచ్చేదప్పుడే!

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా కూలీ. ఈ సినిమాలో భారీ తారాగణం నటించింది. బాలీవుడ్ నుంచి అమిర్ ఖాన్ ఈ సినిమాలో ఓ గెస్ట్ రోల్ చేయగా, టాలీవుడ్ నుంచి కింగ్ నాగార్జున కూలీలో విలన్ గా నటించారు. కన్నడ స్టార్ ఉపేంద్ర. మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ కూలీలో కీలక పాత్రల్లో నటించారు.భారీ క్యాస్టింగ్ తో తెరకెక్కిన ఈ సినిమాపై రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్నాయి. కోలీవుడ్ నుంచి మొదట రాబోయే రూ.1000 కోట్ల సినిమా ఇదేనని కూలీ సినిమాపై చాలానే ఆశలు పెట్టుకున్నారు తమిళ ఆడియన్స్. కానీ రిలీజ్ తర్వాత వారి అంచనాలన్నీ తారుమారయ్యాయి. కూలీ సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం దక్కలేదు.దీంతో ఈ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా కూలీ మూవీ వరల్డ్ వైడ్ గా రూ.500 కోట్లు వసూలు చేసింది. ఆగస్ట్ 14న ప్రేక్షకుల ఇండిపెండెన్స్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలవగా. ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఓ వర్గం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కూలీ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ గురించి అప్డేట్ వచ్చింది. సెప్టెంబర్ 11నుంచి ప్రైమ్ వీడియోలో కూలీ సినిమా రిలీజ్ కానున్నట్టు మేకర్స్ వెల్లడిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూలీ సినిమా సెప్టెంబర్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుందని ప్రైమ్ వీడియో వెల్లడించింది. శృతి హాసన్, సత్యరాజ్ కీలకపాత్రలో నటించిన కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయగా సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించిన విషయం తెలిసిందే.




## మా ఇద్దరికీ చాలా పోలీకలున్నాయి



దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. మలయాళ హీరో అయినప్పటికీ తెలుగులోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దుల్కర్. ఓకే బంగారం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన దుల్కర్ అప్పట్నుంచి తన ప్రతీ సినిమానూ తెలుగులోకి డబ్ చేస్తూ వస్తున్నారు. టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దుల్కర్ తెలుగులో తనకు మంచి ఆదరణ ఉందని గుర్తించిన దుల్కర్ మహానటి సినిమాలో జెమినీ గణేషన్ గా జీవించి ఎంతో మందిని మెప్పించారు. తర్వాత సీతారామం సినిమాతో రామ్ గా ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న దుల్కర్, రీసెంట్ గా లక్కీ భాస్కర్ తో మరో మంచి సక్సెస్ ను అందుకుని సక్సెస్‌ఫుల్ గా దూసుకెళ్తున్నారు. అయితే ఓ వైపు హీరోగా నటిస్తూనే దుల్కర్ తన బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తారనే విషయం తెలిసిందే. సూపర్ హిట్ గా దూసుకెళ్తున్న కొత్త లోక తాజాగా దుల్కర్ తన సొంత బ్యానర్ అయిన వేఫేరర్ ఫిల్మ్స్ లో కొత్త లోక అనే సినిమాను తెరకెక్కించగా ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచి మంచి కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తుంది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. రీసెంట్ గా ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించగా అందులో దుల్కర్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ హీరోయిన్ నాకు చెల్లి దుల్కర్ లాంటి అందమైన హీరో ఓ హీరోయిన్ గురించి మాట్లాడుతూ ఆమె తన చెల్లి లాంటిదన్నారు. కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తనకు చెల్లి లాంటిదని, గత జన్మలో తామిద్దరూ ట్విన్స్ గా పుట్టి ఉంటామని అన్నారు. తనకు, కళ్యాణికి సేమ్ వర్రీస్, సేమ్ ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయని, చాలా విషయాల్లో ఇద్దరం సిమిలర్ గా ఉంటామని దుల్కర్ చెప్పగా ఇప్పుడాయన మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక కొత్త లోక సినిమా విషయానికొస్తే డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 28న రిలీజైంది. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మంచి టాక్ రాగా, మొదటి రోజే కొత్త లోక రూ.2.7 కోట్లు కలెక్ట్ చేసింది. సుమారు రూ.30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాల్ని తెచ్చిపెట్టింది

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com